ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 101 శనివారం 31-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

వేములవాడ సమగ్ర అభివృద్ధే ధ్యేయం..

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 38 ఎజెండా అంశాలకు ఆమోదం



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ (సర్వసభ్య) సమావేశం శుక్రవారం జరిగింది. పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా సాగిన ఈ సమావేశంలో పాలకవర్గం మొత్తం 38 ఎజెండా అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తమ పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. వార్డుల వారీగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, ప్రజలకు అత్యవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ ప్రగతికి సంబంధించిన అంశాలపై గౌరవ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులతో కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు.

ఇటీవల నిర్వహించిన బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లపై సమావేశంలో చైర్మన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. పట్టణంలోని మహిళలు, ప్రజలందరూ అత్యంత వైభవంగా, సంతోషంగా బతుకమ్మ ఉత్సవాలు జరుపుకునేలా వినూత్న రీతిలో మున్సిపాలిటీ తరఫున ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. గత పాలకవర్గంలో బతుకమ్మ ఉత్సవాల నిమిత్తం ప్రారంభంలో రూ. 12 లక్షలు ఖర్చు చేసి క్రమంగా రూ. 32 లక్షలు, ఆపై రూ. 34 లక్షల వరకు వెచ్చించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసారి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, అదనపు ఏర్పాట్ల నిమిత్తం కొద్దిగా వ్యయం పెరిగినప్పటికీ, పట్టణ ప్రజలు మరియు మహిళల నుంచి అపారమైన ప్రశంసలు లభించాయని తెలిపారు. పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడాన్ని జీర్ణించుకోలేని కొంతమంది కావాలని లేనిపోని విమర్శలు చేస్తున్నారని, అటువంటి వ్యాఖ్యలను వారి విచక్షణకే వదిలేస్తున్నామని మండిపడ్డారు.తమ కొత్త పాలకవర్గం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వినాయక చవితి, బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఎక్కడా చిన్న పొరపాటు కూడా దొర్లకుండా ఊరు పండుగలా ఘనంగా నిర్వహించామని సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణాభివృద్ధికి సంబంధించి స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ నాయకత్వంలో అనేక మైలురాళ్ళు సాధిస్తున్నామని చైర్మన్ వివరించారు. పవిత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ సమగ్ర అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే రూ. 250 కోట్ల భారీ నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆలయ ప్రధాన రహదారిని రూ. 6.50 కోట్ల అంచనా వ్యయంతో బిటి (తార్) రోడ్డుగా అభివృద్ధి చేయడమే కాకుండా, పట్టణ సౌందరీకరణలో భాగంగా ప్రతిష్ఠాత్మకమైన ఎంట్రన్స్ టవర్లు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు రూ. 1.40 కోట్ల నిధులు వెచ్చించామని పేర్కొన్నారు.

ప్రస్తుత పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడానికి ముందే గౌరవ ఎమ్మెల్యే రూ. 4.20 కోట్ల ప్రత్యేక నిధులను తీసుకువచ్చి పట్టణంలో మురుగునీటి డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. తమ పాలకవర్గానికి అనుభవం లేదంటూ విమర్శలు గుప్పించే వారికి చేతల ద్వారానే సమాధానం చెబుతామని, గత ఐదేళ్ల పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతామని చైర్మన్ హెచ్చరించారు. ప్రతినెలా క్రమం తప్పకుండా సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ కౌన్సిలర్లు, అధికారులు, ఎమ్మెల్యే సమన్వయంతో వేములవాడ పట్టణ ప్రజలకు పారదర్శకమైన, అవినీతి రహిత పాలనను అందిస్తామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, టీపీవో అభినవ్, టీఓ అన్వేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుకుమార్, ఆర్ఐ రాజేందర్, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టబద్రులు.. రిటైర్డ్ ఉద్యోగులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..

మాజీ పార్లమెంట్ సభ్యులు.. పశ్చిమ ఎమ్మెల్సీ ఇంచార్జ్ బోయినపల్లి వినోద్ కుమార్





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

కాజిపేట్ రైల్వేస్టేషన్‌లో.. బి ఆర్ యస్ పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గజ్జేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులను కలిసి వరంగల్ –ఖమ్మం –నల్గొండ పట్టభద్రుల ఓటరు ఎన్రోల్మెంట్ కార్యక్రమా నికి ముఖ్యఅతిధిగా మాజీ పార్లమెంట్ సభ్యులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ బోయినపల్లి వినోద్ కుమార్, హాజరై కాజిపేట్ రైల్వేస్టేషన్ మాస్టర్ ఆర్ రవీందర్ ని అలాగే రైల్వే టి.టి లను రైల్వే బుకింగ్ క్లర్క్ లను కలిసి వరంగల్- ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఓటరు ఎన్రోల్మెంట్ చేసుకోవాలని ఎన్రోల్మెంట్ ఫారమ్స్ అంద చేసినారు. అనంతరం బోయిన పల్లి వినోద్ కుమార్ మాట్లాడు తూ పట్టభద్రులు విద్యార్థులు ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ఓటరు నమోదు చేసుకోవాలని కోరినారు కాజిపేట్ రైల్వే కార్మికులతో నాకు ఎంతో అనుబంధం ఉందని గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్న ప్పటికీ జ్ఞాపకాలు గుర్తు చెశారు ఇంక ఈ కార్యక్రమం లో మాజీ వికలాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి, బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్, ప్రొపెసర్ దినేష్, రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, సుంచు కృష్ణ,మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, దువ్వ కనుకరాజు, బేదరుకోట రంజిత్, ఎండి ఆష్టాల్,ఎండి హుస్సేన్, దువ్వ నరేష్, గజ్జేట కరుణ్, నయీమ్, జుబేర్, సుంచు అశోక్, కోండ్ర శంకర్, కుమ్మరి రాజ్, మర్యాల కృష్ణ, కుమార్ గాజుల విజయ్ రాబర్ట్ చెంద్రశేఖర్‌లు పాల్గొన్నారు

సేవ చేయాలంటే అవసరార్ధుల దగ్గరకు మనమే వెళ్లాలి : డాక్టర్ అనితా రెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అనురాగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యా లయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి శుక్రవారం హన్మకొండ లోని వాజ్ పై కాలనీ లోని స్లమ్ ఏరియా అంబేద్కర్ నగర్ స్లమ్ ఏరియా, కొన్ని గుడిసెవాసుల ఇండ్లు సందర్శించి వారి పిల్లలు స్కూల్ కి వెలుతున్నారా, ఎవరు డ్రాపవుట్స్ ఉన్నారు, 18 సంవత్సరాలలోపు ఎవరు అయినా బాల్యవివాహాలు చేస్తున్నారా అడిగి తెలిసికొని పరిశీలించారు చదువుకోక పోతే కలిగే నష్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాన్ని వారికి అర్థం అయే రీతిలో చెప్పారు, ఒంటరి మహిళల పథకాలు, వృద్ధాప్య పెన్షన్, దివ్యాంగుల పెన్షన్ పట్ల అవగాహన కల్పించి ఎలా తీసికోవాలి ఎవరిని కలవాలి వంటి విషయాలు వారికి తెలియచేసారు, ఈ సందర్భం గా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేదల వరకు చేరాలంటే మనం ఏసి హల్లో కూర్చుండి అవగాహన కార్యక్రమాలు నిర్వహించ కూడదని ఎవరైతే అవసరా ర్థులు ఉన్నారో వారి దగ్గరకు మనం వెళ్లి వారికి అర్థం అయే విధంగా చెప్పాలని ముఖ్యంగా వారి మంచి మనం కోరుతున్నా మన్న భావన వారికి కలిగేలా మన ప్రవర్తన ఉండాలని అప్పుడే ప్రతి మంచి పథకం, ప్రతి మంచి చట్టం అమలు చేసే అవకాశం ఉంటుందని అవసరార్థులకు ఆ ఫలాలు అందుతాయని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు,

అనంతరం వారి కోసం సేకరించిన బట్టలు పంపిణీ చేయడం జరిగింది,, శరీరాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, ఉంపెందర్ రెడ్డి, రాఘవ , గుడిసెవాసులు పాల్గొన్నారు.

క్రీడల్లో అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ..



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. ఖేలో ఇండియా ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉషు పోటీల్లో కళాశాలకు చెందిన కే.స్నీతిక 45 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించడంతోపాటు జమ్మూకశ్మీర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. కరీంనగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అండర్-19 పోటీల్లో ప్రతిభ కనబరిచి పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించడంతోపాటు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన వనరులు కల్పిస్తున్నామని, నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పిస్తూ విద్యార్థులను వివిధ స్థాయిల పోటీలకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు వాలీబాల్‌లో ఎస్.చక్రిత, ఖో-ఖోలో ఎం.కార్తీక, టేబుల్ టెన్నిస్‌లో ఏ.మనస్వి, హాకీలో కే.స్నీతిక, వి.అక్షర, కె.సాక్షర, ఏ.ఆశ్రిత, బాస్కెట్‌బాల్‌లో రమ్యశ్రీ ఉన్నారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీ మహా ర్యాలీకి కాంగ్రెస్ ప్రత్యేక బస్సు

జెండా ఊపి ప్రారంభించిన బండి రమేష్..



ఎమ్. లక్ష్మి – ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ప్రజల ఓటు హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని నిరసిస్తూ, అగ్రనేత రాహుల్ గాంధీ సాగిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి మద్దతుగా నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మహా ర్యాలీలో పాల్గొనేందుకు లితెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉ పాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సుల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు.

ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ప్రత్యేక బస్సులకు బండి రమేష్ స్వయంగా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

క్రికెట్‌లో సత్తా చాటుతున్న మంథని యువకెరటం



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) వన్డే లీగ్‌లో మంథనికి చెందిన ఖాజా మజహరుద్దీన్ అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఎలిగెంట్ జట్టు తరఫున మారేడ్‌పల్లి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి, ఒక మెయిడిన్ ఓవర్‌తో పాటు 48 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమీల్ అహ్మద్ తనయుడైన ఖాజా, హైదరాబాద్‌లో కోచ్ సలాం బయాష్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. క్రికెట్‌లో రాణించి తన సొంతూరు మంథనికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపాడు. యువ క్రికెటర్ ప్రదర్శనపై మంథని ప్రాంత క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

3లో

నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసిన ఘనుడు ఉక్కుమనిషి 'సర్దార్'

హత్య కేసులో ఇద్దరు సోదరులకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష

మంథని పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు.. గోదావరిఖని కోర్టు కీలక తీర్పు



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

హత్య కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరు సోదరులకు గోదావరిఖని అదనపు జిల్లా సెషన్స్ కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన క్రైమ్ నంబర్ 257/2021 కేసులో ఈ తీర్పు వెలువడింది. మంథని మండలం తోటగోపయ్యపల్లి గ్రామంలో 2021 అక్టోబర్ 31న కుటుంబ వివాదం నేపథ్యంలో బండెల రాయగట్టు, బండెల లింగయ్య అనే ఇద్దరు సోదరులు బండెల లక్ష్మి కుటుంబంపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. అడ్డుకునేందుకు వచ్చిన ఆమె కుమారుడు బండెల రవిపై ఏ1 రాయగట్టు గొడ్డలితో, ఏ2 లింగయ్య కర్రతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన రవి మరుసటి రోజు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మంథని పోలీసులు నిందితులను అరెస్టు చేసి, సమగ్ర దర్యాప్తు అనంతరం 2021 డిసెంబర్ 22న న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయస్థానం ఇద్దరు నిందితులకు పదేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 5 వేల జరిమానా విధించింది.

ఈ తీర్పును ఇన్‌ఛార్జ్ అదనపు జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల ప్రకటించగా, ప్రజా న్యాయవాది సీహెచ్ పద్మజ ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ఈ కేసు దర్యాప్తును ఎస్ఐ పి. చంద్రకుమార్, సీఐ జి. సతీష్ నిర్వహించగా, కోర్టు డ్యూటీ అధికారులు శంకర్, ఆదేశ్, సురేందర్ సాక్షులను న్యాయస్థానంలో హాజరుపరచడంలో సహకరించారు. నేరస్థులకు శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో కేసు విచారణకు సహకరించిన మంథని పోలీసుల కృషి ఈ తీర్పుతో ఫలించింది.

నేరరహిత వరంగల్ డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం

వరంగల్ సిపి ఎన్.శ్వేత, ఐపీఎస్





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శు క్రవారం తెల్లవారుజామున పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో పోలీసు బృందా లు ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివ నగర్, ఎల్.బి.నగర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించా రు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు, సమాజ భద్రతకు తీవ్ర ముప్పు అని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. వ్యసనానికి గురైన వారికి చికిత్స, కౌన్సెలింగ్ అందించి సాధారణ జీవనం లోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా రౌడీషీటర్లు, పాత నేరస్థులు, డ్రగ్స్ కేసుల్లో ప్రమేయం ఉన్నవారు, అనుమానితులతో కలిపి మొత్తం 107 మందిని అదుపు లోకి తీసుకొని డ్రగ్స్ పరీక్షలు చేయగా, వారిలో 29 మందికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందని, వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తెలిపా రు.అలాగే సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 17 ద్విచక్ర వాహనాలు,2 కార్లు,3 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను నిబంద నల ప్రకారం స్వాధీనం చేసుకు న్నామని, అలాగే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో మానవ ఆక్రమణ యాక్ట్ చట్టం కింద ఒక కేసు నమోదు చేశామని తెలిపారు.కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లోని నేరాలు, అసాంఘి క కార్యకలాపాలపై సమాచారం సేకరించామని,నేరాల నియంత్ర ణలో సీసీటీవీ కెమెరాల ప్రాధా న్యతను వివరిస్తూ,ప్రతికాలనీ లో కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని సూచించారు.ఇకనుండి ఇదే విదమైన ఆకస్మిక తనిఖీ లు నిరంతరం కొనసాగుతా యని, డ్రగ్స్ వినియోగం, విక్రయాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే డయల్ 100 / 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియ జేయాలని స్థానిక ప్రజలను కోరుతూ, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉ ంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత వరంగల్ ఇంచార్జీ ఏసిపి నరసింహారావు మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ, మడికొండ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోండి..

మీ ఓటు హక్కును వినియో గించుకోండి.. అంటూ పట్ట భద్రులకు విజ్ఞప్తి చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత. మాజీ కార్పొరేటర్.. ఉడుతల సారంగపాణి

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకొని, ప్రజాస్వామ్య బలోపేతానికి మీ వంతు బాధ్యతను నిర్వర్తిం చండి అంటూ 8వ డివిజన్లో.. మాజీ డివిజన్ అధ్యక్షుడు పులి విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు శ్రీధర్, సాగర్,సురాశి మహేష్‌లు పాల్గొన్నారు

మంథని గౌతమేశ్వర దేవాలయంలో ఘనంగా శిఖర కలాపకర్షణ పూజలు..






టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గోదావరి సమీపంలో గల పురాతన శ్రీ గౌతమేశ్వర దేవాలయంలో శిఖర కలాపకర్షణ కార్యక్రమం శుక్రవారం వైభవంగా వేద పండితుల పర్యవేక్షణలో గౌతమేశ్వరా దేవాలయ చైర్మన్ గుండా రాజు వారి పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, నవగ్రహ పూజ, హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

వారితో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎల్లంకి వంశీధర్ లక్ష్మీనారాయణ దేవాలయం చైర్మన్ తిరుమలేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్భట్ల శీను, జంబోజు సమ్మయ్య, మరియు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఈవో రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసిన ఘనుడు ఉక్కుమనిషి 'సర్దార్'

అక్టోబర్ 31...ఉక్కు మనిషి జయంతి



సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే- దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయనను సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించారు. భారతదేశంలో కలిసేందుకు విముఖంగా ఉన్న, విభేదిస్తున్న పలు రాష్ట్రాలను జాతీయవాది అయిన పటేల్ ఒప్పించి, ఏకం చేసి భారతదేశంలో ఐక్యం చేసిన నేపథ్యంలో ఆయన్ను భారత దేశ ఉ క్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా) అని కూడా పిలుస్తుంటారు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవారు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నారు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యా సంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపు ఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించు కోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచరుడు, కార్యదీక్షా పరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1932లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉపయోగ.పడింది.

గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలం దించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది ...ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ- 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉ ండదు. మొత్తాన్ని కోల్పోవడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా... 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపు నిచ్చారు. కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలా చారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబేద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.

అఖండ భారతావని సమగ్రతకు సమైక్యతకు చిత్త శుద్ధితో కృషి సల్పిన సర్దార్ పటేల్ ఖ్యాతిని అంతర్జాతీయంగా చిరస్థాయిగా నిలపాలని నరేంద్రమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ పటేల్ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించి శ్రీకారంచుట్టారు. విగ్రహాన్ని గుజరాత్‌లో నర్మదానది మధ్యలో సర్దార్ సరోవర్ డ్యాంకు మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించేందుకు నిర్ణయించి నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. ఈ విగ్రహం నిర్మాణం అక్టోబర్ 2014లో ప్రారంభించి అక్టోబర్ 2018 లో అంటే 4 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేశారు. ఐక్యతా ప్రతిమను సర్దార్ వల్లభభాయి పటేల్ 143వ జయంతి సందర్భంగా 2018 అక్టోబర్ 31వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గుజరాత్‌లో 182 నియోజక వర్గాలున్న నేపథ్యంలో పటేల్ విగ్రహం ఎత్తు 182 మీటర్లు ఉండేట్లుగా నిర్మించారు. ఈ విగ్రహం ఎత్తు 597 అడుగుల ఎత్తుతో 19వేల చదరపు కిలోమీటర్ల వ్యాసార్ధంలో 3000 కోట్ల భారీ ఖర్చుతో పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీని కోసం 75వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, 5వేల 700 టన్నుల ఉక్కు, 18వేల 500 టన్నుల స్టీలు రాడ్లు, 22వేల 500 టన్నుల రాగి షీట్లు వినియోగించారు. 2500 మందికి పైగా కార్మికులు పనిచేశారు. అమెరికాలోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహానికి రెండింతలు పెద్దదియైన సర్దార్ పటేల్ ఐక్యత స్మారక చిహ్నం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం కావడం భారతీయులకు గర్వకారణం.

సోమనపల్లిలో మాజీ ఎంపీటీసీ మండపు రాంబాయి కి నివాళులర్పించిన నాయకులు..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మండపు రాంబాయి శుక్రవారం (30-10-2026) అకాల మరణం చెందారు. ఆమె మృతి చెందిరన్న వార్త తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామానికి చెందిన పుర ప్రముఖులు సోమనపల్లిలోని ఆమె నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంబాయి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ లోటును తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ. అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి, సెగ్గం రాజేష్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, రామడుగు మారుతి రావు, మాజీ కాశేశ్వరం డైరెక్టర్, మాజీ సర్పంచ్ బాపుతో పాటు గ్రామానికి చెందిన ఇతర నాయకులు, పుర ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి..

మహాదేవపూర్ కిషన్ ప్రత్యక్ష సాక్షి



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోచింగ్ సెంటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ (విముక్త చిరుతల పార్టీ) రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లాలో ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందలేక పోటీ పరీక్షలకు దూరమవుతున్నారని అన్నారు. అలాంటి విద్యార్థులకు అండగా నిలిచేందుకు జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, పేద విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గారు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి, అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసేంతవరకు విద్యార్థుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని అంబాల అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులలి తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్ననొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.


స్లిమ్‌గా..స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్రస్టెలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్



బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.

అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి.ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.



పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.

ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్ల సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకో వచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!



దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

కాళేశ్వర ముక్తీశ్వరుడి హుండీకి కానుల వర్షం

నాలుగు నెలల 18 రోజులకు రూ.16.60 లక్షల ఆదాయం




కాళేశ్వరం, ప్రత్యక్ష సాక్షి కిషన్ మహదేవ్‌పూర్

దక్షిణ కాశిగా పేరుగాంచిన కాళేశ్వరం పుణ్యక్షేత్రంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపును శుక్రవారం నిర్వహించారు. గత నాలుగు నెలల 18 రోజుల కాలానికి సంబంధించి నిర్వహించిన ఈ లెక్కింపులో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా మొత్తం రూ. 16,60,214 ఆదాయం సమకూరింది. ఆలయ పర్యవేక్షణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు ప్రక్రియను నిర్వహించారు. భక్తులు స్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ఆదాయాన్ని లెక్కించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ శర్మ, కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ఆలయ ధర్మకర్తలు కుంభం పద్మ, దొడ్డి అశోక్, కాటం సత్యం, జలవంచ సీతారాం, దుర్గయ్య, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే యూనియన్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన కానుకలతో ఆలయానికి ఆదాయం సమకూరగా, హుండీ లెక్కింపు ప్రక్రియను సంబంధిత అధికారులు, సిబ్బంది సమక్షంలో నిర్వహించారు.

పట్టభద్రుల ఓటరు నమోదు.. చురుగ్గా 31వ డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు సదస్సులు..





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం 31 డివిజన్లో జోరుగా కొనసాగు తుంది.శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు 31 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్, డివిజన్ ఎమ్మెల్సీ ఇంచార్జ్, డిసిసి జిల్లా సభ్యులు మామిండ్ల సురేష్, అర్హులైన ప్రతి పట్టబద్రుని ఇంటికి వెళ్లి ఓటు నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ పిండి జెజ్జులు వెనుకంటి బాలకృష్ణ ఏ నబోతుల సతీష్ బొల్లం పున్నం చందర్ వెనుకంటి రాకేష్ కాయిత అనిల్ నాగనబోయిన సంతోష్ పిండి మహేష్ పిన్నింటి మధు కోరిగొప్పల సంజయ్ ఇనుముల రాజ కుమార్, మామిండ్ల రమేష్ వెనుకంటి రామ్ ఆరెళ్ళ అభిలాష్ పిండి హరీష్ వెల్దండి శంకర్ సంతోష్ మాచర్ల అనిల్ మరియు సీనియర్ నాయకులు బూత్ ఇన్చార్జులు కాంగ్రెస్ శ్రేణులు పాలుగొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..

48వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్.. మెట్టపల్లి రమేష్




ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

48వ డివిజన్ ఇన్‌చార్జ్ మేటపల్లి రమేష్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ దర్గా కాజిపేట్ బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ సి ఓటర్ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్. డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామోజు శ్రీనాథ్, శిరీష్, హబీబ్, తట్ల రమేష్,పాల్సన్, అంబాలా రమేష్, కళ్లెం వెంకటేష్, శ్రీకాంత్ చారి , మరియు ఫజల్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ పట్టభద్రులు విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు.

రిటైర్డ్ కార్మికులు హెల్త్ కార్డు రెన్యువల్ చేసుకోవాలి..

రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షులు వాసాల శంకర్



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలో సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షులు వాసాల శంకర్ మాట్లాడారు. మందమర్రి డివిజన్లోని వివిధ కండ్లు పనిచేసే రిటైర్ అయిన కార్మికులు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి హెల్త్ కార్డు రెన్యువల్ చేసుకొని పెన్షన్ తో పాటు వైద్య సౌకర్యాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లైఫ్ సర్టిఫికెట్ హెల్త్ కార్డు రెన్యువల్ చేసుకోనట్లయితే పెన్షన్ తో పాటు వైద్య సేవలు నిలిచిపోవడం జరుగుతుందని గతంలో ఇలాగే ఒక వెయ్యి 57 మంది లైఫ్ సర్టిఫికెట్ సమర్పించనందున వైద్య సేవలు నిలిచిపోవడం జరిగిందని వారు గుర్తు చేశారు.డివిజన్లోని రిటైర్ అయిన కార్మికులు వారి భార్యలతో మీసేవ సెంటర్లకు వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేస్తూ అయ్యిందా లేదా నిర్ధారించుకుని రావాలని లేనట్లయితే పెన్షన్ తో పాటు వైద్య సేవలు నిలిచిపోతాయని ఈ విషయాన్ని గ్రహించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ సలహాదారు కందునూరి రాజన్న కంబాల రాజనర్సు నాయకులు జక్కం రాజన్న పోల్ సంపత్ ఆసం కొమురయ్య గస్సిగంటి మల్లయ్య సిహెచ్ గట్టయ్య వీరయ్య ఏ మధునయ్య బొంగుని మల్లయ్య జూపాక రాజులు పలువురు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో కాకతీయ కాల్వకు మరమ్మత్తులు ప్రారంభించిన జువ్వడి నర్సింగరావు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోశుక్రవారం హొ23 లక్షల రూపాయలతో పెద్దాపూర్ కాకతీయ కాల్వకు మరమ్మత్తులు చేయించి దానిని ప్రారంభించిన రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు పెద్దాపూర్ లో కాకతీయ కాల్వకు మరమ్మత్తులు ప్రారంభించినందుకు గాను గ్రామ ప్రజలు రైతులు జువ్వడి నర్సింగరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.11 వ డివిజన్ పరిధిలోని పోతననగర్‌లో సుమారు రూ. 1.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోతననగర్ ప్రాంతంలో గత నాలుగు దశాబ్దాలుగా రహ దారుల సమస్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. గతంలో డాంబర్ రోడ్లు నిర్మించినప్పటికీ ప్రతి వర్షాకాలంలో రోడ్లు దెబ్బ తినడం, తిరిగి మరమ్మతులు చేయడం పరిపాటిగా మారిం దన్నారు. ముఖ్యంగా భారీ వాహనాలు నిరంతరం రాక పోకలు సాగించే ఈ రహదారిపై తరచూ సమస్యలు తలెత్తు తున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టి నట్లు వివరించారు.నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడం, మురుగునీరు రోడ్లపైకి రాకుండా సైడ్ డ్రైనేజీలకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల నిర్మాణం సమన్వయంతో జరిగితేనే ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని 26 డివిజన్లలో పార్టీకి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా అన్ని డివిజన్లకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఒక్కో డివిజన్‌కు సుమారు రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్ల వరకు అభివృద్ధి నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వరంగల్ నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టు కొని త్వరలోనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులు పూర్తయితే నగరంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని పేర్కొన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టే సమయంలో రోడ్లను తవ్వాల్సి వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తుగా సహకరిం చాలని కోరారు. తాత్కాలిక ఇబ్బందులను ఓర్చుకొని భవిష్యత్ తరాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలపై రాజకీయ విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఉపయోగపడే పనుల్లో అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయడం సహజమని, కానీ నిరంతరం రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మ, డివిజన్ ఇంచార్జ్ బోడ డిన్న,మాజీ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్,డివిజన్ అధ్యక్షులు సమద్,మాజీ అధ్యక్షులు సంగీత్,గోల్కొండ సాంబయ్య,బొమ్మ సురేష్,పూర్ణ,క్రాంతి,రోషన్ తదితరులు పాల్గొన్నారు

గంగాపురిలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురిలో ఈరోజు మున్సిపల్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. వార్డులో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు దోమలు, క్రిముల వ్యాప్తిని అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం, వార్డు పారిశుధ్యమే లక్ష్యంగా నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. దీనికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ మనోహర్ రెడ్డి కి కౌన్సిలర్ ఎరుకల స్రవంతిరమేష్ బాబు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

మెట్‌పల్లి మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన రాపల్లి లక్ష్మి శంకర్ దంపతులు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం శ్రీమతి రాపల్లి లక్ష్మి శంకర్ దంపతులు అక్షరాల ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు రూపాయలు 25,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది పట్టణ పద్మశాలి సంఘంఅధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం నాగరాజు కోశాధికారి బేతు భాస్కర్ సహాయ కార్యదర్శి గంగుల ప్రసాద్,ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్ సాంస్కృతిక కార్యదర్శి వాసాల నరేష్ కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు మరియు సంకు ప్రసాద్ మిట్టపల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు



వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ శిలా స్థాపన మహోత్సవం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నూతన నిర్మాణ పనుల్లో భాగంగా అమ్మవారి గర్భగుడికి సంబంధించిన మొదటి శిలాన్యాస శిలా స్థాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు విచ్చేశారు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి నూతన నిర్మాణ పనులను వారు లాంఛనంగా ప్రారంభించారు తదుపరి నూతన దుకాణ సముదాయం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోట గంగాధర్ దొంతుల రాజకుమార్ కోట సుమన్ మున్సిపల్ గౌరవ కౌన్సిలర్స్,దేవాలయ కమిటీ కార్యవర్గ సభ్యులుహౌహౌఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, కుల బంధువులుహౌహౌమహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు ఆచరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మంథని మార్కెట్ జెసిబితో మళ్లీ పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని కూరగాయల మార్కెట్ కాంట్రాక్ట్ కు సంబంధించిన సూపర్వైజర్ జెసిబి తో శుక్రవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మార్కెట్ కు సంబంధించిన పనులను కాంట్రాక్ట్ ఆదేశాల మేరకు పనులు ప్రారంభించామని వారు తెలపరిచారు పది రోజులు క్రితం బోర్ వేశారు తర్వాత . భూమి పరీక్ష చేశారు. మొత్తానికి మార్కెట్ పనులు మెల్లమెల్లగా అయితే పనులు జరుగుతున్నట్టు సమాచారం కనబడతా ఉంది మొత్తానికి శుక్రవారం జెసిపి తో సూపర్వైజర్ మళ్లీ పనులు ప్రారంభించడంతో ప్రజలు మార్కెట్ పనులు మెల్లమెల్లగా కొద్దికొద్దిగా కొనసాగుతా ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com